



# పగిలిన మంచు

ఓశుపాటి ఉమామహేశ్వరమ్

కూర్చుంటూనే కూరుకుపోయేడు సోఫాలో.

ఒక్కక్షణం అగాధంలోకి జారిపోతూన్న భావన కలిగినా, సర్దుకున్నాక ప్రాణానికెంతో హాయనిపించింది శివరావుకి.

అంత మెత్తదనాన్నీ, ఆ మెత్తదనంలోని సుఖాన్నీ అనుభవించడం జీవితంలో అదే మొదటిసారి.

సోఫాలో కూర్చున్న మరుక్షణాన గొప్పవారి బ్రతుకులెంత సుఖంగా, హాయిగా, ఉంటాయో అనుభవంలోకొచ్చింది శివరావుకి.

ఓసారి డ్రాయింగ్ రూం అంతా కలియజూసేడు.

గోడలకేసిన రంగుల మొదలూ, కాళ్ల కింద నలుగుతూన్న తివాసీ వరకూ ప్రతీ అంగుళమూ ఖరీదైందే.

సినిమాల్లో తప్ప నిజ జీవితంలో అటువంటి భవంతిని చూసెరగని శివరావుకి తన రూపం గిప్పిబొమ్మలా అగుపడింది ఎదురుగా ఉన్న అద్దంలో.

కొద్దిసేపు హాలునీ, హాలులోని అలంకరణల్నీ, కిటికీ అవతల ఉన్న పూదోటనీ, కర్టెన్స్ డిజైనుల్నీ, తివాసి నాణ్యతనీ పరిశీలించేక టీపాయ్ మీది న్యూస్‌పేపర్ తీసి చూడసాగేడు.

చేతులు యాంత్రికంగా పేజీలు తిప్పుతున్నా బుర్ర మాత్రం ఎటో ఉంది.

శేఖరం ఎంతో ఆశగా ఉన్నాడీ ఉద్యోగం గురించి. వాడి కోర్కె ఫలిస్తుందా? తన ఫ్రెండ్ తండ్రికి తెల్సినంత మాత్రాన ఈవిడ వాడి ఉద్యోగానికి రికమెండ్ చేస్తుందా? ఇటువంటి రికమెండేషన్ల కోసం ఇంకెంతమంది వస్తారో ఈవిడ దగ్గిరికి. ఉద్యోగం దగ్గిర అభ్యర్థుల తొక్కిసలాట ఎంతగా ఉంటుందో ఇటువంటివాళ్ల రికమెండేషన్ల రద్దీ కూడా అంతగానూ ఉంటుంది. ఆ రద్దీకి తట్టుకుని ఇక్కడ రికమెండేషన్ సాధించగల్గితే అక్కడ ఉద్యోగం సంపాదించి వచ్చేట్టే.

ఎంత తెలివిగలవాడైనా, ఎంత యూనివర్సిటీ ఫస్టైనా, రికమెండేషన్ కోసం స్వయంగా బయల్దేరుతూంటే తనే అడ్డుపడి ఆపేడు.

ఎంత చదూకున్నా అక్షరజ్ఞానమే తప్ప వ్యవహార జ్ఞానమేముంటుంది? పైగా అభ్యర్థి రికమెండేషన్ అర్థించడానికిపోతే ఉన్న విలువకూడా పోవచ్చు కొన్ని సందర్భాల్లో. అందుకే – వీలైనంత లౌక్యంగా మాట్లాడి వ్యవహారం సెటిల్ చేయగలనన్న ధీమాతో వాణ్ణి ఆపేసి తను బయల్దేరేడు.

తీరా ఇది బెడిసికొడితే 'ఏదో పెద్ద సాధించుకొస్తానని బయల్దేరి ఇదా చేసొచ్చిన నిర్వాకం. నేనెళ్ళినా బాగుండేదేమో' అనేస్తే – తల తీసెక్కడ పెట్టుకోవాలి తను!

మెట్లమీద అలికిడయే సరికి సర్దుకు కూచున్నాడు.

ఫేడెడ్ జీన్స్‌లో ఉన్న పద్దెనిమిదేళ్ళ అమ్మాయి చెంగు చెంగున ఎగురుతూ వొచ్చింది. వాలకాన్ని బట్టి చూస్తే కాలేజికి వెడుతున్నట్టుగా ఉంది.

అందమూ, ఐశ్వర్యమూ ఆడా మగా తేడాని కన్పించనీయవేమో అన్పించింది శివరావుకి ఆ పిల్లన్జూస్తుంటే.

ఒకే ఊపున దూసెళ్ళిపోతూన్నా చటుక్కున ఆగి మర్యాదగా అడిగింది.

'మమ్మీ కోసమా'

అవునన్నట్టు తలాడించేడు.

'జస్టెమినిట్. మెడిటేషన్‌లో ఉంది.'

'నౌకరు చెప్పేడు.'

'ఓ కే. దెన్, ప్లీజ్ రిలాక్స్'

పంచకళ్యాణిలా ఛెంగున ఎగురుతూ వెళ్ళిపోయింది. శివరావుకి ముచ్చటేసింది ఆ పిల్లని చూస్తుంటే. దేనికి కొదవలేని జీవితాలిలాగే ఉంటాయి కాబోలనిపించింది.

'ఠంగ్' మంది గోడ గడియారం ఆలోచనల్ని తుంచేస్తూ. ఆగకుండా అలాగే తొమ్మిది సార్లు కొట్టింది.

'వొచ్చి సగం ఐందన్నమాట' అనుకున్నాడు శివరావు. ఓసారి ఎదురుగా ఉన్న రెండు ద్వారాలకేసి చూసేడు, 'ఆవిడ' వొచ్చే సూచనలేమన్నా ఉన్నాయేమోనని.

వాడి ఉద్యోగం కాదుగానీ తనకి ఇంటర్వ్యూలాగా ఉంది మనః పరిస్థితి. జీవితంలో ఎవరి ముందూ ఏ విషయకంగానూ

## మునిసిపల్ చెత్తనుండి ఆల్కహాల్!

జపానులోని ఆటమిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు ఒక అపూర్వ విజయాన్ని సాధించినట్లు ప్రకటిస్తున్నారు.

పట్టణ వీధులలోని చెత్తకుప్పను పోగుచేసి 'గ్లూకోస్' ను తయారు చేస్తారట. ఈ 'గ్లూకోస్'ను ఆధారంగా చేసుకుని ఆల్కహాలును తయారు చేయవచ్చునట.

చెత్త చెదారంలో వుండే సెల్యులోజ్ మెటీరియల్‌కు ఒక విం జిన్ సంపర్కంతో రేడియో యాక్టివ్ కిరణ ప్రయోగాన గ్లూకోస్‌గా మారుతుంది. 30 గంటల ప్రయోగ కాలంలో ఈచెత్త అంతా గ్లూకోజ్‌గా మారటం జరిగింది. విం జిన్ మాత్రం మారలేదు. ఈ సరికొత్త ఆల్కహాల్ 'న్యూ ఎనర్జీ సోర్స్'గా ఉపయోగించ వచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. నూతన శకానికి ఇది నాంది ప్రస్తావన అవుతుందని ప్రకటిస్తున్నారు.

చేజాసి విరగడు తను. కానీ వాడి ఉద్యోగం కుటుంబానికి ఆధారం కాబట్టి ఈసిఫారసు యాచన కోసం పూనుకోక తప్పలేదు. అడగడానికి అభిమానంగా ఉన్నా తప్పదు.

కొందరికి అభ్యర్థించడంగూడా వెన్నతో పెట్టిన విద్య. అంతవారు ఇంతవారు అని పొగిడో, కాళ్లావేళ్లాపడో మొత్తానికి అను కున్నది సాధిస్తారు.

తను అలా కాదు.

వివరన్నా వివేన్నా అడగాల్సొస్తే వాళ్ళు కాదనరన్న ధైర్యంపుంటేనే బయట పడ్తాడుకానీ, లేదనిపించుకోవాల్సొస్తుందని లేశమాత్రం అనుమానం కలిగినా చాలు మనసులోనే ఆ కోర్కెకి శాశ్వత సమాధి కట్టేస్తాడు. అంతేగాని నిరాకరింపబడి అవమానంపాలు కావడం తన తత్వానికే విరుద్ధం.

అటువంటిది ఇవేళ — ఒకరిముందు — అందునా ముక్కూమొహం తెలీని ఒక అపరిచితురాలి ముందు-దేహీ-అవడానికొచ్చేడు. దైవమేంచేయనున్నాడో!

శివరావుకి ఓ పక్క దిగులుగా ఉన్నా మరోపక్క తనను తను సమాధాన పరచుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.

పరిచయస్తులచేత లేదనిపించుకుంటే బాధపడాల్సొస్తుంది. కాని అపరిచితులచేత కాదనిపించుకుంటే మళ్ళీ జన్మలో వాళ్ళ మొహం చూడక్కర్లేదుకదా-బాధ కల్గినా తాత్కాలికం — వాళ్ళని మనమూ మర్చిపోతాం— మనని వాళ్ళూ మర్చిపోతారు. తెల్లారిలేస్తే మన్లాంటి వాళ్ళెంత మందో

# పగిలిన మంచు

వాళ్ళకి. మనం గుర్తుంటాం గూడానా! కాబట్టి మన గౌరవానికేం భంగం వాటిల్లదు.

'రమ్మంటున్నారయ్యా'

ప్రశ్నార్థకంగా చూసేడు నౌకర్ని. "విక్కడికి రావడం? అమ్మగారిక్కడికి రాదా' అన్నట్టు.

'ఆఫీసు గదిలో ఉన్నారు. ఆ ఎదురుగా ఉన్న గదే. ఎళ్లండి.'

శేఖరం భవిష్యత్తుకోసం మనసులో ఇష్టదేవతా ప్రార్థనచేసి, నౌకరు చూపించిన గదిలోకి అడుగెట్టేడు.

ఏదో ఫైల్ చూస్కుంటున్నదల్లా తలెత్తి చూసిందావిడ.

'నమస్కా...' మాట ఆగిపోయింది.

విత్తిన రెండు చేతులూ మధ్యనే ఆగిపోయేయి.

అడుగు పడక ఉన్నచోటే బొమ్మైపోయేడు శివరావు. 'సీత' అన్న రెండక్షరాలుచ్చరించింది గుర్తుకొచ్చిన గతం.

'మిటీ-మేడమ్ లక్ష్మీదేవి అన్నారు—!' అన్నాయి ఆశ్చర్యబోయిన ఆలోచనలు అనుమానం తీరక.

వెంటనే జవాబిచ్చేయి మరుగువడ్డ జ్ఞాపకాలు.

'పూర్తిపేరు సీతామహాలక్ష్మి కదా!'

*  *  *

ముఫ్ఫై యేళ్ళ పైబడే— ఇంకా స్వాతంత్ర్యం రాని రోజులవి.

బందర్లో అప్పుడు శివరావు తండ్రి తాసీల్దారుగా ఉండేవాడు. వాళ్ళింటి పక్కనే సీతా వాళ్ళిల్లు. అప్పట్లో రామ నరసింహంగారు- సీత తండ్రి- ప్రముఖ గాంధేయవాది. పేరుమోసిన ప్లీడరు.

తెల్లవాళ్ళ కింద పన్జేస్తున్నాడని శివరావు కుటుంబమంటే సీత తండ్రికి చిన్న చూపు ఉండేది. ఇరుగు పొరుగు అవడం మూలాన రాకపోకలూ,ఇచ్చిపుచ్చుకోడాలూ మామూలుగా నేఉన్నా అంతఃకరణాలూ ఆప్యాయతలూ మాత్రం అంతంత మాత్రంగానే ఉండేవి, కుటుంబ యజమానుల పద్ధతుల్ననుసరించి.

శివరావు అప్పటికే డిగ్రీ కంప్లీట్ చేసి ఏఅ చెయ్యాలో తోచక నిరుద్యోగ పర్వంలో గడుపుతూన్న రోజులవి. ఊసుపోక పాకెట్ మనీ కోసం ట్యూషన్స్ చెప్తూన్న రోజులవి.

సీతకప్పుడు పదిహేనేళ్ళుంటాయేమో. మరో కుటుంబంలో ఐతే ఏ ఆడపిల్లయినా ఆ పాటికి ఇద్దరు పిల్లల తల్లి అయ్యుండేది. కానీ సీత తండ్రి అభ్యుదయ భావాలుగల వాడు గనుక సీత ఇంకా అలాగే వుంది, అర విరసిన మందారంలా. ఆనాటి సంఘ నియమాన్ని ఉల్లంఘించి, సీతను కేంబిడ్జి పరీక్ష క్కూర్చోబెట్టి సంగీత సాహిత్యాల్లో కృషి చేయిస్తూ, నరసింహంగారు సీతనెంతోగారాబంగా పెంచేవారు.

శివరావుకి మంచి గాత్రం వుండేది. సీతకి సాహిత్యం పట్ల మక్కువ గూడా వుండేది. ఈ సంగీత సాహిత్యాల సంగమమే తీరిక సమయాల్లో వాళ్ళిద్దరూ చేరువ కావడానికి దోహదం చేసింది.

*  *  *

శివరావునిచూసి లక్ష్మీదేవి గూడా ఆశ్చర్యబోయింది.

కాలగర్భంలో మూడు దశాబ్దాలు కలిసిపోయేయి.

ఐనా 'శివం' రూపం ఆమెకు గుర్తే

అప్రయత్నంగా లేచి నిలబడింది.

శివం!

నువ్వా!!

విన్నాళ్ళకి!!!

మాటలు మనసులో విరిసిపడుతున్నై. పెదవి దాటట్లేదు. ఇద్దరూ అలా నిలబడి పోయేరు ఫ్రీజ్‌షాట్‌లా. ఒక్క క్షణం... రెండువిముషాలు.. కాదు కొన్నియుగాలు ...

# ★ వార

**29-2-1980 శుక్రవారం మొదలు**
**6-3-1980 గురువారం వరకు**

**మేషం :** మీ గోచారగ్రహ సంపదలో కొంత మార్పు సంభవించింది. అందుచేత, వ్యాపార విస్తరణ కార్యక్రమంలో మునుపటికంటే అధిక లాభదాయక ఫలాలుంటాయి. షష్ఠమంలోని శనిగ్రహం! అనంత సత్ఫలదాయకుడు. ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాల్లో వృత్తిలో ప్రగతిగలదు. స్త్రీలకు : సర్వ రంగాలలో ముఖ్యంగా కళా రంగంలో ప్రఖ్యాతి లభిస్తుంది.

**వృషభం :** ప్రయత్నాలు చేయండి, కృషి జరుపండి, విస్తారంగా వ్యవహారాలలో జోక్యం గలుగ జేసికోండి, వ్యాపార వృత్తులలో ప్రగతి సాధించటానికి ప్రయత్నించండి. అన్నీ అనుకూలమే. ఏవైనా అడ్డంకులుంటే తొలగిపోయే, అనుకూల గ్రహ సంపదకు లోపంలేదు. వృత్తిలో ఇబ్బందులున్నా, ఆపద సంభవింపదు. ధనలాభమున్నది. స్త్రీలకు : లాభం, గౌరవం, కార్యానుకూలం, గృహానందం సంభవం.

**మిథునం :** మీకు అనేక విధాల నూతన పరిచయాలు ఏర్పడనున్నవి. మీ ప్రయత్నాలు ఫలవంతం. మీ కార్యకలాపాలు నిర్విఘ్నంగా, ప్రశాంతంగా, హాయిగా సాగిపోతాయి. దైవకార్యాలు బాగుంటాయి. పలు విధములైన అవకాశాలు చిక్కి, ధనాదాయం వృద్ధికాగలదు. క్రయ విక్రయాలు బాగుంటాయి. స్త్రీలకు : అనేక నూతన విషయాలలో, పెద్దల పరిచయంతో వారం గడిచిపోతుంది.

**కర్కాటకం :** మీ రచనా విధానంలో ప్రగతి కనిపిస్తుంది. మీ కృషి ఫలవంతం కావటంతో మీకు ఆనందం సభవం. గ్రంథకర్తలకు కళోపాధి గల వారికి, గాయకులకు, కళా రంగంలో చేయి తిరిగిన వారికి అఖండ ఖ్యాతి సంభవమయ్యే సమయం. ఉద్యోగ వృత్తులు బాగుంటాయి. ఉత్తరాల మూలాన ముఖ్య విషయాలగూర్చి బంధువులతో చర్చలుంటాయి.

**సింహం :** ఆరోగ్యం ఎంత శ్రద్ధగా గమనిస్తే అంత మంచిది. చేయిజారిపోయిన ద్రవ్యం చేజిక్కే అవకాశం కనిపించదు. మిత్రులు బంధువులు నిష్ఠూరాలాడే సమయం. అతిగా దేనిలో జోక్యం పుచ్చుకోకండి. 'అతి సర్వత్రా వర్జయేత్' అనిగదానానుడి. స్త్రీలకు : రాబడిలో, వృత్తిలో, ఉద్యోగంలో నిరుత్సాహజనకమైన వారం. గమనించాలి.

**కన్య :** మీరు చేసే కృషిలో, లోపం లేకపోతే, మీ కార్యక్రమానికి ఎలాటి ఆటంకాలుండవు. భూములు, నగలు, వాహనాలు ఎలాగైనా సంపాదించుకోవాలనే తాపత్రయముంటుంది. కొంతలో కొంత నెరవేరే సూచన కూడా కలదు. బాగా సన్నిహితులైన మిత్రులతోనో, ఆత్మీయులతోనో సంఘర్షణ లుండగలవు. వారం చివరి రోజులు చికాకు కలిగిస్తాయి. స్త్రీలకు: గృహ కార్యభారంతో, ప్రయాసతో, అధిక ప్రయత్నంతో సామాన్యలబ్ధి ఉంటుంది.

# పగిలిన

'సీతా !–' అనబోయేడు శివరావు.

అంతలోకే తమాయించుకున్నాడు.

ఇప్పుడామె 'సీత' కాదు.

మేడమ్ లక్ష్మీదేవి.

మాజీ వెల్ ఫేర్ మినిష్టర్. ప్రస్తుతం ఎం. ఎల్. ఏ. ప్రముఖ సోషల్ వర్కర్... బోలెడు సంస్థల్లో బోలెడు మెంబరీ పొజిషన్సు, సంఘంలో బోలెడు గౌరవం ... ప్రతిష్ట... పరపతి... ఆస్తి అంతస్తు...

తనో! కేవలం ఒక బడిపంతులు. ఉద్యోగంలో చేరినప్పటినుంచీ ఈనాటి వరకూ ఎదుగూ బొదుగూ లేని బడిపంతులు.

పూర్వపు పరిచయం వున్నంతమాత్రాన చటుక్కున 'సీతా' అనేస్తే ఏంమర్యాద ? ఏంసంస్కారం ? పైగా తమ కార్యార్థియై వచ్చేడు. నోరు జారితే ఇంకేమన్నా ఉందా?

'శివం' అంది ఈలోపు లక్ష్మీదేవి ఆశ్చర్యం నుంచి తేరుకుని. కల్లోగూడా అనుకోలేదు ఆమె, మళ్ళీ ఇద్దరూ కలవడం జరుగుతుందని.

ఆ పిలుపు శివరావుని మళ్ళీ ముప్పైఏళ్ళ శిశిరాల వెనక్కి తీసికెళ్ళింది. అప్పటి పిలుపు ఇలానే ఉండేది. ధైర్యం వచ్చింది. ఫరవాలేదు. మనిషి మారలేదన్నమాట.

ఐనా 'సీతా !' అనేకపోయేడు. అనాలని ఉన్నా, అనదగ్గ చనువున్నా, ఆమె పిలుపు సమకూర్చిన ధైర్యం ఉన్నా సాహసించలేకపోయేడు ఇద్దరి అంతరాలూ దృష్టిలో ఉంచుకుని

'ఎన్నాళ్ళకి- ఇన్నేళ్ళకి–' ఇలా కావాలనే టెలిగ్రాఫ్ భాష వాడేడు. అంత ఎత్తున ఉన్న ఆమెని నువ్వనాలో, మీరనాలో తోచలేదు.

'కూర్చో' అంది, లక్ష్మీదేవి తను కూర్చుంటూ

కూర్చున్నాడు. మనసంతా కంగారుగా ఉంది. అసలే జంకుతూ వచ్చేడు దానికి తగ్గట్టు ఎదురైంది పాతనేస్తం. పోర్షన్ తెలీకుండా బలవంతాన స్టేజి ఎక్కవలొచ్చిన వాడిలా ఉంది పరిస్థితి.

ఆఖరికి గొంతు పెకల్చుకొని అన్నాడు,

'మీరు... ఐ మీన్... నువ్వు... నన్ను మరిచిపోలేదు'.

నవ్వింది లక్ష్మీదేవి.

అదే నవ్వు. కానీ ఇందులో అమాయకత లేదు. అభిమానంఉంది. పసితనం, పడుచుతనం స్థానే ప్రౌఢతనం ఉంది.

'మన పేర్లలో వున్న కష్టాలివే చాంతాడంత పేర్లు పెడతారు. ఆనక అంట కత్తెరేసి అటు సగమో, ఇటు సగమో పిలుస్తారు. జనవాళ్ళూ, నీలాంటివాళ్ళూ 'సీతా' అంటే బైట ప్రపంచంలో 'లక్ష్మీదేవి'గా చెలామణి ఔతూ వస్తున్నాను. వెఱశి 'సీతా మహాలక్ష్మి'గా స్కూల్ సర్టిఫికేట్ చూస్కుంటేగానీ నాకే గుర్తురాదు.'

శివరావు కొద్దిగా రిలీవ్ ఫీలయేడు, ఆమె కలుపుగోలు తనానికి. పూర్వపు ఫ్రీనెస్సూ, చనువూ ఆ మాటల్లో ధ్వనించడంవల్ల వాతావరణం కొద్దిగా తేలికపడినట్లనిపించింది.

'బాగున్నావా' అన్నాడు.

మళ్ళీ నవ్విందామె, మళ్ళీ దొంతరలా.

'ఆ ఉన్నావ్ గా. అడుగడుగునా ఐశ్వర్యం, హోదా...' ఆ గొంతులో అతిశయం బదులు నిర్వేదం.

శివరావుకి కొరుకుడు పళ్ళేదు ఆమాటలు. ఏమిటామెకు లోపం. పాజిషనుంది. పండంటి సంతానం ఉంది. అన్నట్టు సంతానమంటే గుర్తుకొచ్చింది. ఇందాక ఎదురైన పిల్లకాక ఇంకా ఎంతమందో ? మొగుడేం జేస్తూంటాడో?? కుతూహలం కల్గింది.

ఆడాళ్ళైతే ఇటువంటి విషయాల్ని చటుక్కున కదుపుతారు. తనలాంటి మగాడికైతే ఎబ్బెట్టోగా వుంటుంది; ప్రసంగవశాత్తు బయట పడాల్సిందేతప్ప.

'కలో, నిజమో నమ్మలేకుండా ఉన్నాను, ఆమె కంఠంలో ఒక అవ్యక్తానందం.

'ఏమిటది ?'

'అదే! నిన్ను మళ్ళీ చూడ్డం, నువ్వు నా దగ్గిరికి రావడం.'

# ఫలం ☆

**తుల :** వృత్తి ఉద్యోగాలు, లోగడ కన్నా బాగుంటాయి. అనుకోనని విధంగా, ఆశ్చర్యకరంగా, మీకు ద్రవ్యానుకూలత లభిస్తుంది. అంగారక గ్రహానుకూలత వలన భూపరిష్కార మార్గాలుండ గలవు. బంధువుల, మిత్రుల రాకపోకలతో, గృహం బాగా సందడిగా ఉంటుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలున్నాయిగదా! అవి లాభదాయకంగా పరిణమించగలవు. స్త్రీలకు : పరోపకార చింతన, స్వల్పాదాయం గల వారం.

**వృశ్చికం:** చాల విధాల లాభదాయకమైన వారం. మరీ చెప్పాలంటే ధనాదాయం కనిపిస్తుంది. శుభ కార్యప్రస్తావనలుండగలవు. కుటుంబానందంగలదు. అమూల్య వస్తు సేకరణలో నిమగ్నులు కాగలరు. కార్యభారం, శ్రమ అధికం. విద్యా పరిశ్రమ, క్రీడా వ్యవహారం చాల మందికి విజయప్రదం. రాజకీయావకాశాలు, మీకు లభించినవి లాభదాయకమేగా ! ఉపయోగించుకోండి. స్త్రీలకు: మామూలుకన్నా అధికరాబడి, నూతనావకాశాలుండగలవు.

**ధనుస్సు :** డబ్బు ఇబ్బంది, అనవసర కార్యాలలో శ్రమ, అధికులతో తగాదాలు, అనవసర మనస్తాపం, అనుకోకుండా వ్యవహారపు చిక్కులుండగలవు. మీ దైనందిన జీవితంలో, కొంత మార్పు కూడా గోచార గ్రహ స్థితి సూచించు చున్నది. వివాదాల జోలికి పోకండి, వ్యాపారనుకూలత అంతంతమాత్రమే. స్త్రీలకు : కళారంగ ఖ్యాతి, వివిధ రంగాలలో గౌరవార్హమైన పదవులూ లభించవచ్చు.

**మకరం :** మీకే ఆశ్చర్యం కలిగించేవి కొన్ని సంఘటనలు ఉద్యోగంలో సంభవించవచ్చు. ఎదురు లేని మీ మాటకు, ఎదురు చెప్పేవారూ ఎదురవుతారు. ఏమనుకున్నా ప్రయోజనం లేదు. వాహనాలను గూర్చిగాని, విలువగల వస్తువులు కొనుగోలు చేయుట యందుగాని, నిమగ్నులవుతారు. రాబడికి ఏమంత ప్రోత్సాహకరమైన వారంగాదు. స్త్రీలకు : రాజకీయ జీవితం, సాంఘికంగా ఉద్యోగపరంగాబాగుండ గలదు.

**కుంభం :** బాగా విజయవంతమైన వారం మీకు. మీపురోభివృద్ధికి కారకత్వము వహించిన గ్రహాలూ బాగా అనుకూలురు. రాజకీయాలలో మీ మాట నెగ్గుతుంది. వ్యాపార విస్తరణలో మీకు అధిక అవకాశమున్నది. ఆదాయం పెరుగుతుంది.అభివృద్ధి కనిపిస్తుంది. స్త్రీలకు : ఆరోగ్యం, అభివృద్ధి,అవకాశాలు సామాన్యం.

**మీనం :** మీ నిర్ణయాలకు తిరుగులేని వారం. మీ అభీష్టం నెరవేరే వారం. మీ ఆలోచనలు ఫలించే కాలం. మీకు, ధన, గౌరవ, వృత్తి రూపంగా అనుకూలత, ఆదరణ, ఆప్యాయత, ఆనందం లభించే వారం. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులలో, కళా రంగంలో మీ ఖ్యాతి అతిశయిస్తుంది.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

# మంచు

శివరావు ఒక్క క్షణం మాట్లాడలేదు. ఆ తర్వాత తల వంచుకొని అన్నాడు.

'నువ్వు...నువ్వేనని తెలీదు.'

'ఆ ముక్క ఇందాక అన్నావు. తెలిస్తే వొచ్చేవాడివి కాదా' చూపుల్లో తీక్షత, గొంతులో విస్ఫారం.

శివరావు కంగారుపడ్డాడు. సర్దుకున్నాడు.

'ఏ...ఏబ్బే... నా ఉద్దేశం అదికాదు. రాదర్ ఇటీజ్ సింప్లీ ఏక్సిడెంట్. మావాడి ఉద్యోగం విషయంలో వాడి ఫ్రెండ్ తండ్రి నీ పేర చిన్న లెటర్ రాసిచ్చేడు. నీ సిఫారసు కోసం, చిన్నవాడికి వ్యవహారజ్ఞానం ఉండదని నేనేవొచ్చేను. అసలు వాడేరావలసింది.'

లక్ష్మీదేవి మొహంలో ఎందుకో కళ తగ్గింది.

ఆ ముఖ కవళికలలో మార్పు ఇట్టే పసికట్టేడు శివరావు.

అనుకున్నంతా ఐంది. రికమెండేషన్ అనేసరికి మొహం చిన్నబోయింది. ఇటువంటి సన్నివేశం ఎదురౌతుంది అని ఊహించేవచ్చినా, అర్థించబోయిన వ్యక్తి ఎవరోకాకుండా ఒకనాటి ఆ పూర్వ ప్రేయసి కావడం మనసును గాయపరిచింది.

ఇందాకే, అసలు కర్టెన్ తొలిగించగానే ఆమె కనపడేసరికి అడుగు ముందుకి పడలేదు. రోటిలో తల దూర్చినట్టు ఎలాగో ఇంతవరకూ నెట్టుకొచ్చేడు వ్యవహారం. కానీ ఇప్పుడామె నుంచి అసంతృప్తికరమైన జవాబు రాకముందే ఉన్నపళంగా అదృశ్యమైపోతే బాగుండుననిపించింది.

'ఏంచదివాడు మీవాడు. ఎందులో ఎప్లై చేశాడు. దేనికప్లై చేశాడు ?'

రోజూ రికమెండేషన్ కోసం వొచ్చేవాళ్ల నడిగినట్టు చాలా కాజువల్‌గా అంది.

ఉత్సాహం చప్పబడిపోయినా, చెప్పక తప్పలేదు శివరావుకి.

'బీకాం చదివేడు. యూనివర్శిటీ ఫస్టు. కలకత్తా యూనివర్శిటీ. కొద్ది ఎక్స్‌పీరియన్స్ ఉంది. హైదరాబాద్‌లో ఉన్న ఒక ఫైనాన్స్ కార్పొరేషన్ బ్రాంచ్‌లో ఎకౌంట్స్ మానేజర్ పోస్ట్‌కి ఎప్లై చేశాడు.'

'వూఁ...గవర్నమెంట్‌లో కాదన్నమాట. ఎవరుచెప్పారు వాళ్లు నాకు తెల్సని...'

'చలపతిరావుగారని కలకత్తాలో ఇంజనీర్‌గా ఉన్నారు. నేనక్కడ తెలుగుస్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాను. మావాడు వాళ్ల బ్బాయి క్లాస్‌మేట్.'

'వూఁ... చలపతిగారి రికమెండేషనన్న మాట. ఏంపేరు మీవాడిది.'

"శేఖరం- పూర్తిపేరు చంద్రశేఖరం."

"అంతే ఔతుందిలే- సూర్యశేఖరం అని ఎవరు పెట్టుకుంటారు గనక. ఆల్‌రైట్, నువ్వడిగితే కాదంటానా. నిశ్చింతగా ఉండు. మీ వాడికి ఉద్యోగం వొచ్చినట్లే."

అవడానికి ఆశ్వాసనైనా విశ్వాసాన్ని కల్గించలేక పోయేయి ఆ మాటలు.

ఐంది. మూణ్ణిమిషాల్లో వొచ్చిన పని తేలిపోయింది. ఏదో అనుకుని వస్తే ఏదో ఎదురైంది.

శివరావు చాలా అనీజీ ఫీలయేడు.

జీవితంలో ఊహించని సన్నివేశం ఎదురైంది. మింగుడు పడకుండా ఉంది. వీలైనంత త్వరగా తప్పుకుంటే మేలు.

మంచిది. వెళ్లొస్తానంటే బాగుంటుందా ఇంత త్వరగా. మంచి చెడ్డా ఐనా మాట్లాడకుండా... ఏం మాట్లాడాలి ...

నౌకరు కాఫీ తెచ్చిపెట్టేడు ఎదురుగా.

సమయానికొచ్చిన కాఫీ సిట్యుయేషన్ సేవ్ చేసింది.

బాగుంది. కాలహరణానికో సాధనం. నెమ్మదిగా కాఫీ సిప్ చేయసాగేడు. కాఫీ గూడా ఐపోవచ్చింది. తప్పదు. ఏదో ఒకటి మాట్లాడాలి.

'బేబీవాళ్ల నాన్నగారు... ఐ మీన్... ఇందాక అమ్మాయిని చూశాలే... ఏం చేస్తుంటారు...'

'ఇన్‌కంటాక్స్ ఆఫీసర్‌గా పనిచేస్తుంటారు. బైదవే.. అది నా కూతురుకాదు. మా అక్కయ్య కూతురు...శకుంతల నీకు తెల్సుగా...'

ఖంగుతిన్నాడు. ఏమనాలో తోచలేదు.

'అలాగా...మమ్మీ అంటుంటే' నసిగాడు.

'నీ తప్పులేదులే. అందరూ అలానే అనుకుంటారు. చిన్నతనం నించీ నా దగ్గిరే పెరగడం మూలాన మమ్మీ అంటుంది.' మళ్ళీ మౌనం. తర్వాతి ప్రశ్నకి రిహార్సలు— ఇంటర్వ్యూ జరుగుతున్నట్టుగా నెర్వస్‌గా వుంది శివరావుకి.

ఒకటిరెండు నిముషాల నిశ్శబ్దం తర్వాత ఆమే అంది, 'నీ తికమక నాకర్థమైందిలే. నువ్వడగడం ఎలాగో తెలీక తికమకపడే ప్రశ్నకి జవాబు చెప్పేస్తాను. నాకు శ్రీవారూ లేరు, పిల్లలూ లేరు. అసలు నాకు పెళ్ళికాలేదు. అంటే నేనే చేస్కోలేదు.'

మళ్ళీ మౌనం.

ఈసారి నిశ్శబ్దం మరీ భయంకరంగా ఉంది. 'నేనే చేస్కోలేదు' అన్న ముక్కలో ధ్వనించిన భావాలు అనంతం.

'ఎందువల్ల' నోటి వరకూ వొచ్చిన ప్రశ్న అక్కడే ఆగిపోయింది. మళ్ళీ ఏం వినాల్సొస్తుందో. ఐనా ఇప్పుడామె పొజిషన్ వేరు. ఏంమాట్లాడదామన్నా అసందర్భంగా తోస్తోంది తనకే. ఒక నిముషం ఊరుకుని

# పగిలిన మంచు

'మరి వెళ్ళొచ్చేనా' అన్నాడు.

ఆ మాట గూడా అసందర్భంగానే తోచింది. ఐనా తప్పలేదు.

ఒకసారి అతని మొహంలోకి తీక్షణంగా చూసింది. కానీ ఆ చూపుల్లో తీక్షణత లేదు. దేన్నో వెదుకుతున్నట్టుగా ఉన్నాయి.

పేలవంగా నవ్వుతూ అన్నది. 'వెళ్ళావా ...అప్పుడే వొచ్చినపనైపోయిందిగా.'

'అదికాదు' తొట్రుపాటువల్ల శివరావు గొంతులోంచి మాట పెగల్లేదు.

'నీగురించి ఒక్కముక్క చెప్పలేదు.'

శివరావు మాట్లాడలేదు.

'ఇంకా నీ(?)తమంది పిల్లలు... ఏంకథ.' మళ్ళీ ఆమే అంది, శివరావు జంకుని పోగొట్టడానికన్నట్టు.

శివరావు సంకోచంగానే జవాబిచ్చేడు.

'ఇంకాలేదు గింకాలేదు. శేఖరం నా స్వంతకొడుకు కాదు, మా తమ్ముడికొడుకు. నాకు పిల్లల్లేరు. నాకూ పెళ్ళి కాలేదు— వింతేంటంటె నేనూ చేస్కోలెదు.'

గుక్కతిప్పుకోకుండా పాఠం వొప్పచెప్పినట్టు చెప్పాడు. మళ్ళీ ఆమె ఒక్కొక్క ప్రశ్న అడగడం తను జవాబు చెప్పడం ఇష్టంలేక.

ఆమె మొహంలో మళ్ళీ రంగులు మారేయి. ఆనేమీ పట్టించుకునే స్థితిలో లేడతను. కంగారుగా ఉంది. తొందరగా అక్కణ్ణుంచి వెళ్ళిపోవాలనుంది.

'ఎందువల్ల ?'

ఐంది. అనుకున్నంతా ఐంది. ఏ ప్రశ్నైతే ఆమె నుండి రాకూడదనుకొన్నాడో, ఏ ప్రశ్ననెదుర్కోకుండానే తను బైట పడదల్చుకున్నాడో, ఏ ప్రశ్న తను అడగాలనుకున్నా ధైర్యంలేక మానేసేడో ఆ ప్రశ్న రానేవచ్చింది.

అతని మౌనం ఆమె భరించలేకపోయింది.

'చెప్పకూడదా'

తన గురించి ఏదో ముఖ్యమైన విషయం తెలిసికోవాలన్న తపన. ఆరాటం.

'ప్లీజ్ చెప్పవూ'

ఆమె కంఠం ఎందుకో వొణికింది.

శివరావు ఇబ్బందిగా మొహం పెట్టేడు. ఒక అవ్యక్తమైన స్థితిలో ఉంది అతని మనసు. మొహంకేసి చూడకపోయినా ఆమె చూపులు తన హృదయాన్ని తడుముతున్నట్టుగా వుంది. కొద్ది విరామం తర్వాత ఏదో నిశ్చయించుకున్న వాడిలా ఆమె మొహంలోకి చూసేడు. తర్వాత ఆమె నుండిచూపు తప్పించి, ముప్ఫైయ్యేళ్ళ మౌనాన్ని బద్దలు జేసేడు.

'ఆ రోజుల్లో నేను నిన్ను నా భార్యగా చేస్కోవాలనుకున్నాను. నేను... నేను... నిన్ను... ప్రేమించేను. కానీ ఆ విషయం చెప్పడానికి భయపడ్డాను. కారణం, నలుగురి ముందు ప్రేమంటే నవ్వేసే సంఘంమనది... పైగా ఆ రోజుల్లో... ఆ వయసులో నాది ప్రేమ అంటే నమ్మేవాళ్ళెవరు. నిరుద్యోగినాయె. అదీగాక మీ కుటుంబానికీ మా కుటుంబానికి ఆర్థికంగా, సాంఘికంగా చాలా వ్యత్యాసాలున్నాయి. మాకన్నా మీ స్థితి ఎన్నో రెట్లు ఎక్కువ. పైగా మీ నాన్నగారికి మీ రిద్దరే ఆడపిల్లలు. మీ వెనక ఆస్తి చూసి ప్రేమ గీమ అని పేలుతున్నానని ఎక్కడంటారోనని భయం. కాగా మా నాన్నగారు దొరల కొలువులో ఉండేవారు. మీ ఫాదరేమో ఫ్రీడం ఫైటర్. ఈ కారణాన ఇద్దరికీ పడేదికాదు.

## మనవి

మా కార్యాలయానికి వచ్చి కథలు, కార్టూన్లు ఇచ్చేవారుకూడా వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి. సం.

యద్దనపూడి సులోచనారాణి సీరియల్ కలల కౌగిలి
మార్చి '80 సంచిక నుండి ప్రారంభం!
1/8 డెమ్మీ సైజు 100 పేజీలు వెల: రు.1·50
సంవత్సర చందా రూ.18/- 29.2.80 లోపు కడితే రూ.15/-లు మాత్రమే!
వివరాలకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్-500 003

మీ నాన్నగారి కంటికి నేనం ఆనేవాళ్ళంకాదు. ఆ పరిస్థితుల్లో నేను బైటపడి వెలితి పడ్డం తద్వారా నేనూ, మా కుటుంబం బజార్న పడ్డం తప్ప ప్రయోజన మేమీ వుండదనిపించి ఊరుకున్నాను. నేను మనసా వాచా కర్మణా నిన్నే కోరుకున్నాను కాబట్టే ఇంకొకర్ని పెళ్ళాడలేక పోయేను.'

ఆగేడు.

ఒక్క నిముషంపాటు గుండెల్నిండా గాలి పీల్చుకున్నాడు. అతని మనసిప్పుడెంతో తేలిగ్గా వుంది. ముప్పైయ్యేళ్ళ గుండె బరువుని ముప్పై సెకండ్లలో దించేసుకున్నాడు. ప్రాణం హాయిగా ఉంది.

ఆమేమనుకున్నాసరే. మనసులోని మాట మనసులోనే మూడి మసైపోకుండా ఆమె ముందుంచడానికి అవకాశం వచ్చినందుకతనికెంతో ఆనందంగా వుంది ఒకపక్క. మరోపక్క పాత భయం సంకోచం అలానే ఉన్నాయి, ఆమేమనుకుంటుందోనని.

చాలా సేపు మౌనం రాజ్యం చేసింది.

సీతేనంత వరకూ తలవంచుకుని తప్పు చేసినవాడికిమల్లే ఉండిపోయినా చివరికామె మొహంలోకి చూడక తప్పలేదు.

యాదృచ్ఛికంగా కలుసుకున్న చూపు ఉలికి పడింది.

రెప్ప వాల్చని ఆమె కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయ్.

'సారీ! మనసులోని మాట చెప్పి నిన్ను ఐ మీన్... ఏం చెప్పాలో తోచట్లేదు... అదే... అవమానపరచలేదు కదా... నేను... నేనసలు వెళ్ళిపోయేవాణ్ణే. పెదవి కదప కంటా... నువ్వు మరీ బలవంత పెడ్తే...'

ఆమెలోని ఆనందాతిశయంతో కూడుకున్న దుఃఖం కట్టలు తెంచుకుంది.

'శివం... శివం... అప్పటికీ ఇప్పటికీ నీలో అదే సంకోచం అదే బెరుకు. ఎవరేమనుకుని పోతారోనని పెదవి విప్పక ఆనాడు నాతో ఒక్కమాట అని వుంటే ఈనాడు మన జీవితాలు వేరుగా ఉండేవి కదా. నీ నోటంట ఆ చల్లని మాటకోసం ఎంతగా ఎదురు చూసేనో తెల్సా. ఆడపిల్లని బైటపడలేక ఎంత అల్లాడి పోయేనో తెల్సా. ఈనాటికి ఇలా ఉండిపోయేనంటే కారణం ఏమిటనుకుంటున్నావు.'

శివరావు తలొంచుకున్నాడు.

'...కానీ... నా మనసు నీతో విప్పి

# పగిలిన మంచు

చెప్పకునేంత చనువులేదు అప్పటికి. ప్రేమ బీజాలు అంకురిస్తున్న తరుణంలోనే మా నాన్నగారికి ట్రాన్స్‌ఫరైంది. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నాల్లో నేను తెలుగు దేశం విడిచి వెళ్ళవల్సొచ్చింది. తిరిగి ఇటురాలేదు, వొచ్చీ ప్రయోజనం ఉండదనుకొని...'

ఒక్క నిముషం ఎవ్వరూ మాట్లాళ్ళేదు. ఇద్దరూ ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్తూండిపోయేరు.

ఉన్నట్టుండి ఇద్దరికీ ఆపుకోలేనంత నవ్వొచ్చింది. ఉలికులికిపడుతూ కళ్ళనీళ్ళొచ్చే పర్యంతమూ విరగబడి హాయిగా మనసు తేలికపడేవరకూ నవ్వుతూనే ఉన్నారు.

'ఎంత చిత్రమైన జీవితాలు మనవి...'

'మనసులోని మాట ఒక్కగా నొక్క మాట చెప్పకోడానికి జడిసి ముప్పైయ్యేళ్ళ నిండు జీవితం నాశనం చేసుకున్నామా...'

> **స్నేహం**
>
> పాప అమ్మతో,
> అమ్మ నాన్నతో,— నేస్తం.
> నాన్న సంసారంతో
> సంసారం నెలజీతంతో—నేస్తం.
>
> — మెహబూబ

'పోనీ జీవితం పోతే పోయింది. వయసు పోతే పోయింది. ప్రేమ సఫలంకాక ముప్పైయ్యేళ్ళు వ్యర్థప్రాయమైతే అయ్యాయి. కానీ... కానీ... జీవితంలో ఇంతకన్నా మంచిరోజు లేదు. కనీసం ప్రేమని వెల్లడించుకుని సాక్ష్యాధారాల్తో సహా నిరూపించుకునే అవకాశం వొచ్చింది, అంతే చాలు.'

'ఈ గదిలో నిన్ను చూడగానే, ఇందాక మమ్మీ అన్న పిల్ల గుర్తుకొచ్చి ఎంత కసి, ఉక్రోషం కలిగాయో తెల్సా! నీ కోసం ముప్పైయ్యేళ్ళుగా తపస్సు చేస్తుంటే, నువ్వేమో హాయిగా పెళ్ళి చేసుకుని కులుకుతున్నావని—'

'నాకూ అంతే! మా వాడికి ఉద్యోగం అనగానే పీక పిసికెయ్యాలన్నంత కోపం వచ్చింది. ఛీ... ఈ మగాళ్ళంతా ఇంతే. అందుబాటులో కొచ్చిన ఆడపిల్లతో ఆడుకుంటారు. తర్వాత తమ దారి తాము చూసుకుంటారు అనిపించి..'

'బావుంది. ఒకరినొకరు ప్రేమించుకుని గూడా, ఇష్టముండిగూడా ముప్పైయ్యేళ్ళ విడబాటు.'

'ఈ భూమ్మీద మనవంటి వారున్నారంటే ఎవరేనా నమ్ముతారా.'

'నువ్వు మీ తమ్ముడుగారబ్బాయిని ఎందుకు పెంచావ్.'

'నువ్వు మీ అక్కగారమ్మాయిని ఎందుకు పెంచావో అందుకే, జీవితంలో ఒంటరితనాన్ని భరించలేక.'

'దొందూ దొందే'

'కాదులే. వాడి మూలాన్నే ఇప్పుడు కలవడం జరిగింది. లేకపోతే మళ్ళీ ఇటొచ్చేవాడినా.'

కొద్ది సేపు నిశ్శబ్దం. తర్వాత హఠాత్తుగా అన్నాడు శివరావు, 'సీతా! జీవితంలో... జీవితంలో ఓసారి చేజార్చుకున్న అవకాశం మళ్ళీ పోగొట్టుకోలేను. ప్రయత్న లోపం ఉండకూడదని అడుగుతున్నాను. ఇకమీదైనా మనిద్దరం కలిసి జీవించడానికి నీకేమైనా అభ్యంతరమా ?'

ఫక్కుమని నవ్వింది సీతామహాలక్ష్మి 'ఇప్పుడా... ఈ ముసలిడిగే వయసులోనా!'

'నాకూ ఇంకా రెండేళ్ళే ఉందిలే సర్వీసు. అదికాదు పాయింటు. కనీసం మన ప్రేమ దైహికమైంది కాదనీ, నిష్కామమైందనీ నిరూపించుకునే ఈ అవకాశాన్ని ఎందుకు సద్వినియోగ పరచుకోకూడదు.'

'కరెక్టే. నా మనసులోని మాటా అదే. నువ్వేమంటావోని అలా అన్నాను. ఇన్నాళ్ళా కళ్ళలో వొత్తులేసుక్కాచుకున్నది నీ సాహచర్యంకోసం కాదూ!'

'హమ్మయ్య! కాలం కరుణించింది. చిలకా గోరింకల్లా కాకపోయినా కనీసం రిటైర్డు చిలకాగోరింకల్లానైనా...'

'రిటైర్డు చిలకాగోరింకలు!!!'

మరుక్షణం ఆ గది నవ్వులతో దద్దరిల్లిపోయింది. ఇంట్లోఉన్న తక్కిన పరిజనం ఏమనుకుంటారోనన్న సంకోచం ఆ నవ్వులకు లేదు.

ముప్పైయ్యేళ్ళ నించీ మూసి ఉంచిన మనసు ఒక్కసారిగా తెరిస్తే, జరిగేదదే.